ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G), రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దిన పత్రిక

**విలేకరులు కావలెను**
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్: 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ సోమవారం 25-8-2025 సంపుటి : 1 సంచిక :73 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 8 వెల రు : 2/-

## హమాస్ ఆయుధాలు వదలకపోతే గాజా సిటీ ధ్వంసం

హమాస్ ఆయుధాలు వీడాలని, బందీలందరినీ విడుదల చేసి, ఇజ్రాయెల్ నిబంధనల ప్రకారం యుద్ధాన్ని ముగించడానికి అంగీకరించకపోతే గాజా నగరాన్ని నాశనం చేస్తామని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి మరోసారి వార్నింగ్ ఇచ్చారు.



హమాస్ ఆయుధాలు వీడాలని, బందీలందరినీ విడుదల చేసి, ఇజ్రాయెల్ నిబంధనల ప్రకారం యుద్ధాన్ని ముగించడానికి అంగీకరించకపోతే గాజా నగరాన్ని నాశనం మిగతా 2లో

## ఈ జాన్ బోల్టన్ అనేవాడు ఒక నీచుడు: ట్రంప్

మాజీ సలహాదారు జాన్ బోల్టన్‌పై ట్రంప్ తీవ్ర విమర్శలు

బోల్టన్‌ను ఓ పనికిమాలిన వ్యక్తి అంటూ వ్యాఖ్యలు

బోల్టన్ ఇంటిపై ఎఫ్‌బీఐ ఆకస్మిక సోదాలు

జాతీయ భద్రతా విచారణలో భాగంగా ఈ దాడులు



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, మాజీ జాతీయ భద్రతా సలహాదారు జాన్ బోల్టన్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. బోల్టన్ ఇంటిపై ఫెడరల్ బ్యూరో ఆఫ్ మిగతా 2లో

## డ్రోన్లు, క్షిపణులతో రెచ్చిపోయిన రష్యా

ఉక్రెయిన్ వ్యాప్తంగా భీకర దాడులు

రష్యా మరోసారి భీకర గగనతల దాడులతో ఉక్రెయిన్‌ను ఉక్కిరిబిక్కిరి చేసింది.



కీవ్: రష్యా మరోసారి భీకర గగనతల దాడులతో ఉక్రెయిన్‌ను ఉక్కిరిబిక్కిరి చేసింది.రాత్రి ఏకంగా 574 డ్రోన్లు, మరో 40 వరకు బాలిస్టిక్, క్రూయిజ్ క్షిపణులను ప్రయోగించింది. మిగతా 2లో

వైసీపీ కార్యకర్తల్లారా.. పండుగ చేసుకోండి..

## నన్ను మాత్రం కెలకొద్దు



- వైసీపీ నేత ఆనం విజయకుమార్ రెడ్డి తనపై చేసిన వ్యాఖ్యలపై కూడా కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తీవ్రంగా స్పందించారు.
- నిజంగా నేను రాజకీయ, ఆర్థిక దందాలు చేసి ఉంటే..నాపై మీ జగన్ ఎందుకు చర్యలు తీసుకోలేదని ఆయన ప్రశ్నించారు.
- 18 నెలలు జగన్‌కు వ్యతిరేకంగా పోరాటం చేసినా ఎందుకు చర్యలు తీసుకోలేదని నిలదీశారు.

వైసీపీ నేత ఆనం విజయకుమార్ రెడ్డి తనపై చేసిన వ్యాఖ్యలపై కూడా కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తీవ్రంగా స్పందించారు. నిజంగా నేను రాజకీయ, ఆర్థిక దందాలు చేసి ఉంటే..నాపై మిగతా 2లో

జీఎస్టీ, అమ్మకం పన్ను వసూళ్లు కూడా ని గత ఏడాదితో పోలిస్తే తగ్గాయని వెల్లడి

ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక విధానాలపై మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆందోళనకరంగా ఉందని, ఆదాయం తగ్గిపోయి అప్పులు విపరీతంగా పెరిగిపోతున్నాయని ఆయన ఆరోపించారు.

అన్ని స్థాయిలలో అవినీతి పెరిగిపోవడమే ఈ దుస్థితికి కారణమని ఆయన ఆరోపించారు.

కాగ్ లెక్కల ఆధారంగా రాష్ట్ర ఆర్థిక దుస్థితిని వివరిస్తూ, టీడీపీ కూటమి ప్రభుత్వం కేవలం 14 నెలల కాలంలోనే రూ.1,86,361 కోట్ల అప్పు చేసిందని జగన్ పేర్కొన్నారు.

తమ ప్రభుత్వం ఐదేళ్లలో చేసిన మొత్తం అప్పులో ఇది 56 శాతానికి సమానమని ఆయన పోల్చి చెప్పారు.

ఎన్నికల ముందు రాష్ట్ర ఆదాయాన్ని పెంచుతామని, అప్పులను తగ్గిస్తామని హామీ ఇచ్చిన టీడీపీ కూటమి, ఇప్పుడు అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తోందని విమర్శించారు.

అధికారం చేపట్టిన అనతికాలంలోనే ఇంత భారీగా అప్పులు చేయడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని అన్నారు.

### అన్ని స్థాయిలలో అవినీతి పెరిగిపోవడమే

# ఈ దుస్థితికి కారణం

**టీడీపీ కూటమి ప్రభుత్వంపై వైఎస్ జగన్ తీవ్ర స్థాయిలో విమర్శలు**

**14 నెలల్లోనే రూ.1.86 లక్షల కోట్ల అప్పులు చేశారు**

**తమ ఐదేళ్ల పాలనలో చేసిన అప్పులో ఇది 56 శాతం**

**రాష్ట్ర సొంత రాబడుల వృద్ధి కేవలం 3.08 శాతానికే పరిమితమైంది**




ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక విధానాలపై మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆందోళనకరంగా ఉందని, ఆదాయం తగ్గిపోయి అప్పులు విపరీతంగా మిగతా 2లో

## స్టీల్ ప్లాంట్‌పై కూటమి ప్రభుత్వ వైఖరి చెప్పాలి



- విశాఖ స్టీల్ ప్లాంట్‌పై కూటమి ప్రభుత్వ వైఖరి చెప్పాలని డిమాండ్ చేశారు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ.
- రాష్ట్రంలో దివ్యాంగులు ధర్నా చేస్తున్నా పట్టించుకోవడం లేదు.
- అసలు కూటమి ప్రభుత్వానికి మానవత్వం ఉందా? అని ప్రశ్నించారు.

విశాఖ స్టీల్ ప్లాంట్‌పై కూటమి ప్రభుత్వ వైఖరి చెప్పాలని డిమాండ్ చేశారు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ. రాష్ట్రంలో దివ్యాంగులు ధర్నా చేస్తున్నా పట్టించుకోవడం లేదు. అసలు కూటమి ప్రభుత్వానికి మానవత్వం ఉందా? అని ప్రశ్నించారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ విశాఖలో మీడియాతో మాట్లాడుతూ..' మిగతా 2లో

### యూరియా కొరత

# కృత్రిమ సంక్షోభం

**ఇది సహజంగా ఏర్పడిన కొరత కాదు**

రాష్ట్రంలో యూరియా కొరత నెలకొందంటూ షర్మిల ఆరోపణలు

బ్లాక్ మార్కెట్‌లో యూరియా బస్తా రూ. 500కు విక్రయిస్తున్నారని వెల్లడి

రాష్ట్రానికి వచ్చిన యూరియా ఏమైందని ప్రభుత్వానికి ప్రశ్న

రైతులకు వెంటనే యూరియా సరఫరా చేయాలని విజ్ఞప్తి మిగతా 2లో




## 2026లో తమిళనాడులో చరిత్ర సృష్టిస్తాం



మధురై సభను విజయవంతం చేసిన మద్దతుదారులకు విజయ్ కృతజ్ఞతలు

విమర్శల్లోని మంచిని మాత్రమే స్వీకరించి ముందుకు సాగుతామని వెల్లడి

విభజన శక్తులకు, కపట రాజకీయాలకు తమ పార్టీ వ్యతిరేకమని స్పష్టీకరణ

1967, 1977 నాటి చారిత్రక తీర్పు 2026లో పునరావృతమవుతుందని ధీమా

పని మాత్రమే రాజకీయాల మాతృభాష అని కీలక వ్యాఖ్య

తమిళనాడులో 2026 అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ చరిత్రాత్మక విజయం మిగతా 2లో

### ఏదీ వృథా కాదు.. చెత్త ద్వారా

# సంపద సృష్టించొచ్చు

**స్వర్ణాంధ్ర కావాలంటే ప్రజల ఆలోచనా విధానం మారాలి**

పదేళ్లలో పది ఘటనలు..

వైసీపీ కుట్రలను బయటపెట్టిన సీఎం చంద్రబాబు

స్వర్ణాంధ్ర కావాలంటే ప్రజల ఆలోచనా విధానం మారాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.



పెద్దాపురం: స్వర్ణాంధ్ర కావాలంటే ప్రజల ఆలోచనా విధానం మారాలని మిగతా 2లో

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో విజయమే లక్ష్యంగా పని చేయాలి



- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలుపు సాధించడానికి వ్యూహాత్మకంగా ముందుకు సాగాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు.
- ఉప ఎన్నికలో అనుసరించాల్సిన వ్యూహాలపై బూత్ లెవల్ కమిటీ సభ్యులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు.

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలుపు సాధించడానికి వ్యూహాత్మకంగా ముందుకు సాగాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు.ఉప ఎన్నికలో అనుసరించాల్సిన వ్యూహాలపై మిగతా 2లో

భారత్ లో తొలి కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని విన్నపం

సిరిసిల్ల లోని పవర్ లూమ్ కార్మికులు ఎదుర్కొంటున్న తీవ్ర ఆర్థిక సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొ

పవర్ లూమ్ కార్మికుల పై పడుతున్న రూ.35.48 కోట్ల బ్యాక్ బిల్లింగ్ బకాయిలను మాఫీ చేసి, వారికి రావాల్సిన రూ. 101.77 కోట్ల విద్యుత్ సబ్సిడీని వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు.

సిరిసిల్ల ప్రాంతం పవర్ లూమ్ పరిశ్రమకు ప్రసిద్ధి చెందిందని, ఇక్కడ సుమారు 25 వేల పవర్ లూమ్‌లు నడుస్తున్నాయని లేఖలో కేటీఆర్ వివరించారు

కుటీర పరిశ్రమల కేటగిరీ కింద 50% విద్యుత్ టారిఫ్ సబ్సిడీ పొందుతున్న యూనిట్లు, అవగాహన లోపంతో ఎస్ఎస్ఐ (ఎస్.ఎస్.ఐ) యూనిట్లుగా మారడంతో ఇండస్ట్రీ-3 కేటగిరీ కిందకు వచ్చాయని కేటీఆర్ లేఖలో వివరించారు.


# హైదరాబాద్ వచ్చేయండి

**'ప్రభుత్వం వెంటనే స్పందించాలి'**

**వచ్చే నెల భారత్ కు వస్తున్న ఓపెన్ ఏఐ సీఈవో**

**ఓపెన్ ఏఐకి హైదరాబాద్ సరైన ప్రవేశ ద్వారం**

సిరిసిల్ల లోని పవర్ లూమ్ కార్మికులు ఎదుర్కొంటున్న తీవ్ర ఆర్థిక సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొ.పవర్ లూమ్ కార్మికుల పై మిగతా 2లో




## ఫాతిమా కాలేజీపై చర్యల విషయంలో జరుగుతున్నది ఇదే



- వందేళ్ల ప్రణాళికతో హైడ్రా ముందుకు వెళ్తోందని హైడ్రా కమిషనర రంగనాథ్ అన్నారు.
- ప్రస్తుతం ఆరు చెరువులను అభివృద్ధి చేస్తున్నట్టు చెప్పారు. బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో హైడ్రా కమిషనర్ రంగనాథ్ మీట్ ది ప్రెస్ నిర్వహించారు.

వందేళ్ల ప్రణాళికతో హైడ్రా ముందుకు వెళ్తోందని హైడ్రా కమిషనర రంగనాథ్ అన్నారు. మిగతా 2లో

## హమాస్ ఆయుధాలు వదలకపోతే గాజా సిటీ ధ్వంసం

చేస్తామని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి మరోసారి వార్నింగ్ ఇచ్చారు.హమాస్ తమ దారికి రాకపోతే విధ్వంసం తప్పదు, వారికి నరకానికి దారులు తెరుచుకున్నట్టేనని రక్షణ మంత్రి ఇజ్రాయెల్ కట్జ్ వెల్లడించారు. త్వరలో గాజాలోని హమాస్ హంతకులు, అత్యాచారం చేసిన వారికి నరకపు ద్వారాలు తెరుచుకుంటాయి. వారు యుద్ధాన్ని ముగించడానికి ఇజ్రాయెల్ షరతులకు అంగీకరించే వరకు, బందీలందరినీ విడుదల చేయాలని, ఆయుధాలను వదలాలని స్పష్టం చేశారు. దీనికి అంగీకరించకపోతే గాజా సిటీ మరో రఫా, బీట్ హనౌన్‌గా మారక తప్పదని హెచ్చరించారు. ఇటీవల గాజా నగరాన్ని స్వాధీనం చేసుకునేందుకు ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ ఆమోదించారు. దీనికోసం రెండు ఆపరేషన్లు నిర్వహిస్తామన్నారు. హమాస్‌ను అంతం చేయడమే లక్ష్యంగా, యుద్ధాన్ని ముగిసి, బందీలను విడుదల చేయడానికి చర్చలు మొదలుపెట్టాలని ఆదేశాలు జారీ చేశారు.

## ఈ జాన్ బోల్టన్ అనేవాడు ఒక నీచుడు: ట్రంప్

ఇన్వెస్టిగేషన్ (ఎఫ్‌బీఐ) అధికారులు సోదాలు నిర్వహించిన కొన్ని గంటలకే ట్రంప్ ఈ ఘాటు వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. బోల్టన్ ఒక నీచుడు అని, ఓ పనికిమాలిన వ్యక్తి అని ఆయన అభివర్ణించారు.జాతీయ భద్రతకు సంబంధించిన అత్యంత కీలకమైన దర్యాప్తులో భాగంగా ఎఫ్‌బీఐ డైరెక్టర్ కాశ్ పటేల్ ఆదేశాలతో శుక్రవారం ఉదయం బోల్టన్ నివాసంపై అధికారులు దాడులు చేశారు. ఈ పరిణామంపై వైట్ హౌస్ హిస్టారికల్ అసోసియేషన్ మ్యూజియంలో మీడియాతో మాట్లాడిన ట్రంప్, ఈ సోదాల గురించి తనకు ముందుగా తెలియదని, టీవీ వార్తల ద్వారానే తెలుసుకున్నానని స్పష్టం చేశారు. "నేనేమీ జాన్ బోల్టన్‌కు అభిమానిని కాదు. అతను నిజంగా ఒక అల్పుడు. సాధారణంగా సైలెంట్‌గా ఉంటాడు కానీ, టీవీ కెమెరాల ముందు మాత్రం నా గురించి చెడుగా మాట్లాడతాడు" అంటూ ట్రంప్ విమర్శించారు.

## డ్రోన్లు, క్షిపణులతో రెచ్చిపోయిన రష్యా

మూడేళ్ల యుద్ధాన్ని ముగించేందుకు దౌత్య పరమైన ప్రయత్నాలు ఊపందుకున్న వేళ ఈ పరిణామం చోటుచేసుకోవడం గమనార్హం. దేశంలోని పశ్చిమ ప్రాంతాలు లక్ష్యంగా రష్యా చేపట్టిన ఈ దాడుల్లో ఎక్కువగా జనావాసాలకు నష్టం జరిగిందని ఉక్రెయిన్ ఆర్మీ తెలిపింది. ఈ ఏడాదిలో రష్యా జరిపిన మూడో అతిపెద్ద డ్రోన్ దాడి, 8వ క్షిపణి దాడి ఇదని వివరించింది. ఈ దాడుల్లో కనీసం ఒకరు చనిపోగా 15 మంది గాయపడ్డారంది. పశ్చిమ దేశాలు అందించిన ఆయుధ సామగ్రి గోదాములు, ఉక్రెయిన్ సైనిక పారిశ్రామిక ప్రాంతాలను లక్ష్యంగా చేసుకున్నట్లు రష్యా రక్షణ శాఖ పేర్కొంది. కొన్ని క్షిపణులు హంగరీ సరిహద్దులకు సమీపంలో పడ్డాయని, అమెరికా ఎలక్ట్రానిక్స్ ప్లాంట్ ఒకటి ధ్వంసమైందని ఉక్రెయిన్ అధికారులు తెలిపారు. ఆ సమయంలో ఫ్లెక్స్ ఫ్యాక్టరీలో 600 మంది పనిచేస్తున్నారన్నారు. వీరిలో దాడి కారణంగా ఆరుగురికి గాయాలైనట్లు వెల్లడించారు. లీవ్ నగరంపై జరిగిన దాడిలో 26 నివాస భవనాలు దెబ్బతిన్నాయన్నారు.

## వైసీపీ కార్యకర్తల్లారా..
## పండుగ చేసుకోండి.. నన్ను మాత్రం కెలకొద్దు

మీ జగన్ ఎందుకు చర్యలు తీసుకోలేదని ఆయన ప్రశ్నించారు. 18 నెలలు జగన్‌కు వ్యతిరేకంగా పోరాటం చేసినా ఎందుకు చర్యలు తీసుకోలేదని నిలదీశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 14 నెలలు అయ్యింది.. మేం ఏ వైసీపీ నేతపై అయినా, కార్యకర్తపై అయినా దాడులు చేశామా? వేధించామా? వెంటాడామా? అక్రమ కేసులు పెట్టామా? చెప్పాలని అన్నారు.నెల్లూరులో శనివారం నాడు నిర్వహించిన మీడియా సమావేశంలో కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ.. వైసీపీ హయాంలో ఆ 18 నెలలు మీరు చేసిన పాపాలు, దుర్మార్గాలు గుర్తుకొస్తూనే ఉంటాయని అన్నారు. నన్ను, నా కుటుంబసభ్యులను, నా తమ్ముడిని వేధించినట్టే వేధించాలనే అనుకుంటే.. ఇప్పుడు కచ్చితంగా చుక్కలు చూపించేవాడిని అని వ్యాఖ్యానించారు. కానీ మా అధినేత చంద్రబాబు గీత దాటితే తాటతీస్తారని చెప్పారు. చట్టవిరుద్ధమైన ప్రతీకార చర్యలకు పాల్పడవద్దని చంద్రబాబు, లోకేశ్ క్లియర్‌గా చెప్పారు కాబట్టే.. మేం చేతులు కట్టేసుకున్నామని స్పష్టం చేశారు. నాకే కాదు రాష్ట్రంలోని అందరికీ అవే ఆదేశాలిచ్చారని వివరించారు. వైసీపీ కార్యకర్తల్లారా.. పండుగ చేసుకోండి.

## స్టీల్ ప్లాంట్‌పై కూటమి ప్రభుత్వ వైఖరి చెప్పాలి

ఏపీలో కూటమి నేతల దౌర్జన్యాలు పెరిగిపోయాయి. మంత్రులు, ఎమ్మెల్యేలపైనా అవినీతి ఆరోపణలు ఎక్కువయ్యాయి. దోచుకోవడంలో కూటమి నేతలు బిజీగా ఉన్నారు. అయినా ప్రభుత్వానికి చీమ కుట్టినట్టు కూడా లేదు. ఎమ్మెల్యేలపై చంద్రబాబు సీరియస్ అయ్యారని చెబుతారు కానీ.. చర్యలు మాత్రం ఉండవా? అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైంది. దోపిడీలు దౌర్జన్యాలు భూ కబ్జాలు పెరిగిపోయాయి.అర్హత కలిగిన వికలాంగుల పెన్షన్లు తొలగిస్తున్నారు. వికలాంగులను తీసుకొని కలెక్టర్లను కలుస్తాం. ఈనెల 30 లోపు సమస్య పరిష్కరించాలి. రాష్ట్రంలో దివ్యాంగులు ధర్నా చేస్తున్నా పట్టించుకోవడం లేదు. అసలు కూటమి ప్రభుత్వానికి మానవత్వం ఉందా?. దివ్యాంగుల తరపున కూడా వైఎస్సార్‌సీపీ పోరాటం చేస్తుందన్నారు.స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరగదని శాసనమండలి సాక్షిగా పవన్ కళ్యాణ్, లోకేష్ చెప్పారు. 32 విభాగాలను ఎందుకు ప్రైవేటు వ్యక్తులకు అప్పగిస్తున్నారు. ఎన్నికల ముందు కూటమి నేతలు విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరగదని చెప్పారు.

## 2026లో తమిళనాడులో చరిత్ర సృష్టిస్తాం

సాధించడం ఖాయమని తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధినేత, ప్రముఖ నటుడు విజయ్ ధీమా వ్యక్తం చేశారు. 1967, 1977లలో ప్రజలు చారిత్రక తీర్పు ఇచ్చినట్టే, రాబోయే ఎన్నికల్లో ప్రజలు తమకు కూడా ఘన విజయాన్ని అందిస్తారని ఆయన అన్నారు. మధురైలో జరిగిన పార్టీ రెండో రాష్ట్రస్థాయి సమావేశం విజయవంతం కావడంపై ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు.మధురై సభను చరిత్రలో ఒక కీలక మలుపుగా అభివర్ణించిన విజయ్, సభకు తరలివచ్చిన జనసందోహాన్ని చూసి తన హృదయం గర్వంతో, ఆనందంతో నిండిపోయిందని తెలిపారు. "సముద్రమంతా మధురైలో కలిసినట్టుగా ప్రజలు తరలివచ్చారు. ఇంతటి ప్రేమను పొందడానికి నేనేం తపస్సు చేశానో అర్థం కావడం లేదు. మీరంతా నా కుటుంబంగా దొరికినందుకు ఆ భగవంతుడికి, ప్రజలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నా" అని ఆయన భావోద్వేగంగా పేర్కొన్నారు.తమ రాజకీయాలు ఎల్లప్పుడూ విభజన శక్తులకు, ప్రభుత్వంలోని కపట నాటకాలకు వ్యతిరేకంగానే ఉంటాయని విజయ్ స్పష్టం చేశారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో విజయమే లక్ష్యంగా పని చేయాలి

బూత్ లెవల్ కమిటీ సభ్యులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి, రాష్ట్ర కో ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ లిమిటెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి, రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ ప్రొ. రియాజ్, రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్ల కొత్వాల్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై రాష్ట్రం మొత్తం దృష్టి సారించినందున ప్రతి కార్యకర్త గెలుపు లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కొత్త, పాత అనే తేడాలు లేకుండా కార్యకర్తలందరిని కలుపుకుని సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. ప్రజల్లో ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా తెలియజేయడం చాలా అవసరమని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే పేదల సంక్షేమం, అభివృద్ధి కోసం అనేక పథకాలు అమలు చేస్తోందని మంత్రి తుమ్మల వివరించారు.

## ఫాతిమా కాలేజీపై చర్యల విషయంలో జరుగుతున్నది ఇదే

ప్రస్తుతం ఆరు చెరువులను అభివృద్ధి చేస్తున్నట్టు చెప్పారు. బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో హైడ్రా కమిషనర్ రంగనాథ్ మీట్ ది ప్రెస్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. హైడ్రాపై ప్రజలకు మరింత క్లారిటీ రావాల్సి ఉందన్నారు. హైడ్రా ఒకటి, రెండేళ్లకు పరిమితం కాదన్నారు. ప్రారంభంలో హైడ్రా చేస్తున్న పనులను ప్రజలు స్వాగతిస్తున్నారని చెప్పారు. హైడ్రా ఏర్పాటులో అనేక అవాంతరాలు ఎదురయ్యాయి ఇలాంటి సంస్థ దేశంలో ఎక్కడా లేదన్నారు.ఫాతిమా కాలేజీ అంశంపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఫాతిమా కాలేజీ 2015-16 లో నిర్మించారు. చారిటీ అనేది సెంకడరీ ఇష్యూ అన్నారు. నగరంలో 900కంటే ఎక్కువ చెరువులు ఉంటే వాటిలో అత్యధిక భాగం చెరువులకు ఫైనల్ నోటిఫికేషన్ రాలేదని అందులో సలకం చెరువు కూడా ఉందన్నారు. తాము కూల్చివేస్తే ఎవరైనా కోర్టులకు వెళ్లే అవకాశం ఉందని అందువల్ల చెరువుల హద్దుల విషయంలో శాస్త్రీయమైన నిర్ధారణ కోసం డేటాను కలెక్ట్ చేస్తున్నామన్నారు.

## మా నాన్నకు హృదయపూర్వక శుభాకాంక్షలు: నారా బ్రాహ్మణి

నటసింహం, ప్రముఖ నటుడు నందమూరి బాలకృష్ణ తన సుదీర్ఘ సినీ ప్రస్థానంలో ఓ అరుదైన మైలురాయిని అందుకున్నారు. ఐదు దశాబ్దాలుగా కథానాయకుడిగా కొనసాగుతున్న ఏకైక నటుడిగా ఆయన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించారు. ఈ అద్భుతమైన ఘనత పట్ల ఆయన కుమార్తె, ప్రముఖ వ్యాపారవేత్త నారా బ్రాహ్మణి సోషల్ మీడియా వేదికగా తన సంతోషాన్ని పంచుకున్నారు.ఈ చారిత్రక సందర్భంపై స్పందించిన నారా బ్రాహ్మణి, తన తండ్రిని మనస్ఫూర్తిగా అభినందించారు. "మా నాన్నగారు నందమూరి బాలకృష్ణకు హృదయపూర్వక శుభాకాంక్షలు. 50 ఏళ్లుగా కథానాయకుడిగా కొనసాగడం అనేది ఓ అద్భుతమైన ఘనత. ఇప్పుడు ఈ ప్రయాణానికి వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ద్వారా ప్రపంచ స్థాయి గుర్తింపు లభించింది" అని ఆమె పేర్కొన్నారు.బాలకృష్ణ కేవలం నటుడిగానే కాకుండా వ్యక్తిగతంగా కూడా ఎంతో ఉన్నతమైన వారని బ్రాహ్మణి కొనియాడారు. "మీరు నిజంగా ఓ అసామాన్య శక్తి. తెరపై మీరు ఒక ఐకాన్ అయితే, బయట కరుణామయుడైన నాయకుడు. మీ అద్భుతమైన ప్రయాణానికి ఇలాంటి ప్రపంచ స్థాయి గుర్తింపు రావడం చాలా గర్వంగా ఉంది. మీరు మా గర్వకారణం, మా హీరో" అంటూ తన తండ్రిపై ప్రశంసల వర్షం కురిపించారు.

# అన్ని స్థాయిలలో అవినీతి పెరిగిపోవడమే ఈ దుస్థితికి కారణం

పెరిగిపోతున్నాయని ఆయన ఆరోపించారు. అన్ని స్థాయిలలో అవినీతి పెరిగిపోవడమే ఈ దుస్థితికి కారణమని ఆయన ఆరోపించారు. కాగ్ లెక్కల ఆధారంగా రాష్ట్ర ఆర్థిక దుస్థితిని వివరిస్తూ, టీడీపీ కూటమి ప్రభుత్వం కేవలం 14 నెలల కాలంలోనే రూ.1,86,361 కోట్ల అప్పు చేసిందని జగన్ పేర్కొన్నారు.తమ ప్రభుత్వం ఐదేళ్లలో చేసిన మొత్తం అప్పులో ఇది 56 శాతానికి సమానమని ఆయన పోల్చి చెప్పారు. ఎన్నికల ముందు రాష్ట్ర ఆదాయాన్ని పెంచుతామని, అప్పులను తగ్గిస్తామని హామీ ఇచ్చిన టీడీపీ కూటమి, ఇప్పుడు అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. అధికారం చేపట్టిన అనతికాలంలోనే ఇంత భారీగా అప్పులు చేయడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని అన్నారు.రాష్ట్ర ఆదాయ వృద్ధి రేటుపై కూడా జగన్ ఆందోళన వ్యక్తం చేశారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర సొంత రాబడుల (పన్ను, పన్నేతర) వృద్ధి కేవలం 3.08 శాతంగానే నమోదైందని తెలిపారు. దేశ జీడీపీ వృద్ధి 9.8 శాతంగా, కేంద్ర ప్రభుత్వ ఆదాయాల వృద్ధి 12.04 శాతంగా ఉన్నప్పుడు, రాష్ట్ర ఆదాయ వృద్ధి ఇంత తక్కువగా ఉండటం ఆర్థిక మందగమనానికి సూచిక అని ఆయన అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ 12.02 శాతం వృద్ధి చెందుతోందని ప్రభుత్వం చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదని ఈ లెక్కలు చెబుతున్నాయన్నారు.ఈ ఆర్థిక సంవత్సరం (2025-26) మొదటి నాలుగు నెలల్లో కూడా పరిస్థితి ఏమాత్రం మెరుగుపడలేదని జగన్ విమర్శించారు. వినియోగానికి సూచికలైన జీఎస్టీ, అమ్మకం పన్ను వసూళ్లు కూడా గత ఏడాదితో పోలిస్తే తగ్గాయని ఆయన వివరించారు. రాబడులు పడిపోవడం, అప్పులు ఖగోళ వేగంతో పెరగడం చూస్తుంటే, ప్రభుత్వం తన పాలనా విధానాలపై తీవ్రంగా పునరాలోచించుకోవాల్సిన అవసరం ఉందని జగన్ హితవు పలికారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆందోళ వ్యక్తం చేశారు. ప్రధానంగా ఆదాయాలు తగ్గిపోయి, అప్పులు పెరిగిపోవడంపై వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు కాగ్ నివేదికలను ఉటంకిస్తూ వైఎస్ జగన్ తన సోషల్ మీడియా అకౌంట్ 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు. 'రాష్ట్ర ప్రభుత్వ ఆదాయాలు భారీగా తగ్గి, అప్పులు పెరిగి పోతున్నాయి. కూటమి ప్రభుత్వ విధానాలతోనే ఈ పరిస్థితి ఏర్పడింది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై కాగ్ నివేదికలు ఆందోళన కలిగిస్తున్నాయి. 2019-24 మధ్య మా ప్రభుత్వంపై టీడీపీ, జనసేన పార్టీలు పదేపదే అబద్దాలు చెప్పాయి. రాష్ట్రంలో ఆదాయ వృద్ధి తగ్గిందనీ, అభివృద్ధి అనేదే లేదని తప్పుడు ప్రచారం చేశాయి. తాము అధికారంలోకి వస్తే సంపద సృష్టిస్తామంటూ కూటమి నేతలు నమ్మబలికారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్ర ఆదాయాలు భారీగా తగ్గాయి. 2024%-%25 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వ సొంత ఆదాయాలు కేవలం 3.08% మాత్రమే పెరిగాయి. కేంద్ర ప్రభుత్వ ఆదాయాల వృద్ధి 12.04% పెరగగా, ఏపీ ఆదాయం భారీగా తగ్గిపోయింది. కూటమి ప్రభుత్వం చెప్పినట్టు నిజంగానే ఏపీ ఆర్థిక వృద్ధి 12.02% ఉంటే, మరి ఆదాయం పెరుగుదల 3.08% దగ్గరే ఎందుకు ఆగిపోయింది?, గతేడాదితో పోల్చితే ఈఏడాది కొంత ఆశాజనకంగా ఉంటుందనుకుంటే మొదటి నాలుగు నెలల్లో కూడా అదే పరిస్థితి నెలకొంది. ప్రజల్లో కొనుగోలు శక్తి కూడా బాగా తగ్గిపోయింది. కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ఆదాయాల వృద్ధి పది శాతం ఉండాల్సి ఉండగా, కేవలం 2.39% మాత్రమే ఉంది. మా హయాంలో అన్ని రకాల అప్పులు కలిపి రూ.3,32,671 కోట్లు మాత్రమే. కానీ టీడీపీ కూటమి ప్రభుత్వం ఈ 14 నెలల్లోనే ఏకంగా రూ. 1,86,361 కోట్లు అప్పు చేసింది. అంటే మా ఐదేళ్ల హయాంలో చేసిన అప్పుల్లో ఇప్పటికే 56% చేశారు. ఆదాయాలు తగ్గి, అప్పులు పెరిగిపోతున్న ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం పునరాలోచన చేయాలి. అన్ని స్థాయిల్లో పెరిగిన అవినీతిని అరికట్టాలి' అని వైఎస్ జగన్ డిమాండ్ చేశారు.మూడు రోజుల సదస్సు ద్వారా మహిళా సిబ్బంది సంక్షేమానికి చేసే సిఫారసులను అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంటుందని డిప్యూటీ సీఎం భరోసా ఇచ్చారు. రాజేంద్ర నగర్ లోని ఆర్‌బీవిఆర్ఆర్ పోలీస్ అకాడమిలో డైరెక్టర్ డీజీ అభిలాష బిష్త్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించిన వుమెన్ ఇన్ పోలీస్ కాన్ఫరెన్స్ కార్యక్రమం ముగింపులో ముఖ్య అతిధిగా డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క పాల్గొన్నారు. పోలీసులు తమ అభిప్రాయలను ఆయన ముందు వెల్లడించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ మహిళా సిబ్బంది వ్యక్తిగత అవసరాలు, యూనిఫామ్ అవసరాలు అన్ని అమలు చేయదగినవే అవేమి గొంతెమ్మ కోరికలు కాదని అన్నారు. మహిళా పోలీస్ సిబ్బంది సమస్యలపై త్వరితగతిన కమిటీ వేసి సైంటిఫిక్ గా రాష్ట్ర ప్రభుత్వానికి అందిస్తే అమలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ప్రజల అవసరాలను తీర్చడమే మా ప్రభుత్వ లక్ష్యం, ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చే సిబ్బంది అవసరాల గురించి ఆలోచన చేయాల్సిన అవసరం ప్రభుత్వాలకు ఉంటుందని తెలిపారు. రాష్ట్ర సిబ్బంది అవసరాలు తీర్చి ప్రజల జీవన స్థితిగతులను ఏ రకంగా మార్చగలం అన్న భావనతో మానవీయ కోణంలో పరిపాలించే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, యావత్ క్యాబినెట్ రాష్ట్రంలో ఉందన్నారు. ఏ రాష్ట్రమైనా అభివృద్ధి చెందాలి అంటే, పెట్టుబడులు రావాలి అంటే శాంతి భద్రతలు బాగుండాలి, అప్పుడే పెట్టుబడులు వస్తాయని తెలిపారు. అంకిత భావంతో పనిచేసే పోలీసు సిబ్బంది ఉన్నప్పుడే అది సాకారం అవుతుంది అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో అనేక కార్యక్రమాలు, ఉత్సవాలు జరిగాయి పోలీసులు జీవితాలను పనంగా పెట్టి చిన్న దుర్ఘటన జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారని తెలిపారు.శాంతి భద్రతల పరిరక్షణలో తెలంగాణ రాష్ట్రం నెంబర్ వన్ గా ఉందన్నారు. పోలీసు సిబ్బంది శ్రమ రాష్ట్ర అభివృద్ధికి మూలం అన్నారు. పోలీసు సిబ్బంది వ్యక్తిగత సమస్యలతో పాటు శాఖపరమైన కార్యాలయాల భవనాలు, పోలీస్ స్టేషన్ లు, సిబ్బంది క్వార్టర్స్ వంటి సమస్యలకు సంబంధించి ప్రతిపాదనలు తీసుకురావాలని పోలీసు అధికారులకు డిప్యూటీ సీఎం సూచించారు. రాష్ట్రంలో విద్యా విధానంలో కొత్త ఒరవడిని ప్రజా ప్రభుత్వం సృష్టిస్తుందని తెలిపారు.

# హైదరాబాద్ వచ్చేయండి

పడుతున్న రూ.35.48 కోట్ల బ్యాక్ బిల్లింగ్ బకాయిలను మాఫీ చేసి, వారికి రావాల్సిన రూ. 101.77 కోట్ల విద్యుత్ సబ్సిడీని వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్కకు ఆయన శనివారం సుదీర్ఘ లేఖ రాశారు.

**ఆత్మహత్యలే శరణ్యం**

సిరిసిల్ల ప్రాంతం పవర్ లూమ్ పరిశ్రమకు ప్రసిద్ధి చెందిందని, ఇక్కడ సుమారు 25 వేల పవర్ లూమ్‌లు నడుస్తున్నాయని లేఖలో కేటీఆర్ వివరించారు. మారిన మార్కెట్ పరిస్థితులతో బతకలేక ఆత్మహత్యలే శరణ్యం అనుకున్న సిరిసిల్ల నేతన్నల తలరాత మార్చేందుకు తమ హయాంలో బతుకమ్మ చీరల పథకం తీసుకొచ్చామని గుర్తు చేశారు. బతుకమ్మ చీరల ఆర్డర్ తో సిరిసిల్ల నేతన్నలకు చేతినిండా పని దొరకడం తో పాటు స్థిరమైన ఆదాయం లభించిందని తెలిపారు. అయితే ప్రస్తుతం పవర్ లూమ్ యూనిట్లు ఎదుర్కొంటున్న సమస్యలు కార్మికులను తిరిగి ఆత్మహత్యల వైపు నెడుతున్నాయని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు.

**హైకోర్టు ఆదేశాలతో పెరిగిన భారం**

కుటీర పరిశ్రమల కేటగిరీ కింద 50% విద్యుత్ టారిఫ్ సబ్సిడీ పొందుతున్న యూనిట్లు, అవగాహన లోపంతో ఎస్ఎస్ఐ (ఎస్.ఎస్.ఐ) యూనిట్లుగా మారడంతో ఇండస్ట్రీ-3 కేటగిరీ కిందకు వచ్చాయని కేటీఆర్ లేఖలో వివరించారు. ఈ క్రమంలో హైకోర్టు ఆదేశాల మేరకు 127 ఎస్ఎస్ఐ యూనిట్లకు, అలాగే 191 ఇతర యూనిట్లకు మొత్తం రూ. 35.48 కోట్లు బ్యాక్ బిల్లింగ్ బకాయిలు పడ్డాయని తెలిపారు. ఈ భారీ మొత్తాన్ని చెల్లించే స్థితిలో కార్మికులు లేరని, ఫలితంగా వారికి పవర్ లూమ్స్ నడపడం కష్టంగా మారిందన్నారు.

**ఆర్థిక ఇబ్బందుల్లో సెస్**

పవర్ లూమ్స్‌కు ప్రభుత్వం నుంచి రావాల్సిన రూ.101.77 కోట్ల సబ్సిడీ విడుదల కాకపోవడంతో, సిరిసిల్ల కో-ఆపరేటివ్ ఎలక్ట్రిక్ సప్లై సొసైటీ (సెస్) తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటుందని కేటీఆర్ లేఖలో పేర్కొన్నారు. టీజీఎన్‌పీడీసీఎల్‌కు చెల్లించాల్సిన విద్యుత్ కొనుగోలు ఖర్చులను కూడా చెల్లించలేకపోతున్నదని వివరించారు. నేత కార్మికులను ఆదుకోవడానికి, వారి జీవనోపాధిని కాపాడడానికి ప్రభుత్వం వెంటనే స్పందించాలని కోరారు. బకాయిలను మాఫీ చేసి, సబ్సిడీలను విడుదల చేసి నేతన్నల జీవితాల్లో వెలుగులు నింపాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు లేఖలో కేటీఆర్ విజ్ఞప్తి చేశారు.ప్రపంచవ్యాప్తంగా టెక్నాలజీ రంగంలో సంచలనం సృష్టిస్తున్న చాట్‌జీపీటీ మాతృసంస్థ 'ఓపెన్ ఏఐ' భారత్‌లో అడుగుపెట్టేందుకు సిద్ధమవుతున్న వేళ, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక ప్రతిపాదన చేశారు. భారత్‌లో తమ తొలి కార్యాలయాన్ని హైదరాబాద్‌లో ఏర్పాటు చేయాలని ఓపెన్ ఏఐ సీఈఓ శామ్ ఆల్ట్‌మన్‌కు ఆయన బహిరంగంగా విజ్ఞప్తి చేశారు.వచ్చే నెలలో శామ్ ఆల్ట్‌మన్ భారత పర్యటనకు రానున్నారు. ఈ సందర్భంగా, భారత్‌లో కృత్రిమ మేధస్సు వినియోగం అద్భుతంగా ఉందని, గత ఏడాదితో పోలిస్తే చాట్‌జీపీటీ వాడకం నాలుగు రెట్లు పెరిగిందని ఆల్ట్‌మన్ ఇటీవల 'ఎక్స్' వేదికగా ప్రశంసించారు. ఆయన పోస్ట్‌కు స్పందించిన కేటీఆర్, హైదరాబాద్‌కు రావాల్సిందిగా ఆల్ట్‌మన్‌ను ఆహ్వానించారు.భారత్‌లో కార్యకలాపాలు ప్రారంభించాలనుకుంటున్న ఓపెన్ ఏఐ వంటి సంస్థలకు హైదరాబాద్ సరైన ప్రవేశ ద్వారమని కేటీఆర్ అభిప్రాయపడ్డారు. దేశంలోనే అత్యంత శక్తివంతమైన ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్ హైదరాబాద్‌లో ఉందని ఆయన నొక్కి చెప్పారు. టీ-హబ్, వీ-హబ్, టీ-వర్క్స్, రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ సర్కిల్ ఆఫ్ హైదరాబాద్ (రిచ్) వంటి అగ్రశ్రేణి సంస్థలను ప్రస్తావిస్తూ, ఈ వాతావరణం ఓపెన్ ఏఐ కార్యకలాపాలకు ఎంతగానో దోహదపడుతుందని వివరించారు.ఈ ఏడాది చివర్లోగా భారత్‌లో తమ కార్యాలయాన్ని ప్రారంభిస్తామని ఓపెన్ ఏఐ ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. ఇప్పుడు కేటీఆర్ ఆహ్వానం నేపథ్యంలో, సంస్థ తన కేంద్రాన్ని ఎక్కడ ఏర్పాటు చేస్తుందనే విషయంపై ఆసక్తి నెలకొంది.

# యూరియా కొరత కృత్రిమ సంక్షోభం

తెలుగు రాష్ట్రాల్లో రైతన్నలు తీవ్రమైన యూరియా కొరత ఎదుర్కొంటున్నారు. బ్లాక్ మార్కెట్లో డబుల్ రేట్లకు యూరియా కొనలేక, రాయితీపై యూరియా లభించక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఈ క్రమంలో ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కూటమి ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు చేశారు. రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న యూరియా కొరత అధికార పార్టీ నేతలు సృష్టిస్తోన్న కృత్రిమ సంక్షోభం అని ఆరోపించారు. ప్రభుత్వం నిర్ణయించిన ధర ప్రకారం ఒక యూరియా బస్తాను రూ.266కు అమ్మాల్సి ఉండగా.. మార్కెట్లో రూ.500కు అమ్ముతున్నారని, ఇదంతా పెద్ద దందా అని ఆరోపించారు.రాష్ట్రానికి ఇప్పటికే 6.34 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా చేరితే ఆ నిల్వలన్నీ ఏమయ్యాయని ప్రశ్నించారు. రైతులకు అందించాల్సిన యూరియాను అక్రమంగా గోదాములకు తరలించి.. కృత్రిమ కొరతను సృష్టించి బ్లాక్ మార్కెట్లో అధిక ధరలకు విక్రయిస్తున్నారని ఆరోపించారు. తెల్లవారకముందు నుంచే యూరియా కోసం రైతులు క్యూ కట్టినా.. రైతు సేవా కేంద్రాల్లో నో స్టాక్ బోర్డులు దర్శనమిస్తున్నాయని తెలిపారు. ఈ సంక్షోభంపై సీఎం చంద్రబాబు నాయుడు స్పందించి సమాధానం చెప్పాలని షర్మిల డిమాండ్ చేశారు. యూరియాను అక్రమంగా నిల్వచేసిన వారిపై ఈసీ యాక్ట్ కింద కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.రాష్ట్రంలో రైతులు తీవ్ర యూరియా కొరత ఎదుర్కొంటున్నారంటూ ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కూటమి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఇది సహజంగా ఏర్పడిన కొరత కాదని, అధికార పార్టీ నేతలు సృష్టిస్తున్న కృత్రిమ సంక్షోభమని ఆమె ఆరోపించారు. ఖరీఫ్ సీజన్‌లో ఎరువుల కోసం రైతులు పడుతున్న అవస్థలు వర్ణనాతీతంగా ఉన్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ.. ప్రభుత్వం నిర్ణయించిన ధర ప్రకారం రూ. 266కు అమ్మాల్సిన యూరియా బస్తాను బహిరంగ మార్కెట్‌లో రూ. 500కు అమ్ముతున్నారని, దీని వెనుక పెద్ద దందా నడుస్తోందని ఆరోపించారు. రాష్ట్రానికి ఇప్పటికే 6.34 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కోటా చేరినట్లు ప్రభుత్వం చెబుతోందని, మరి ఆ నిల్వలు ఏమయ్యాయని ఆమె ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. రైతులకు అందాల్సిన యూరియాను అక్రమంగా గోదాములకు తరలించి, బ్లాక్ మార్కెట్‌లో అధిక ధరలకు అమ్ముకుంటున్నారని ఆమె దుయ్యబట్టారు.రైతులు తెల్లవారుజాము నుంచే కిలోమీటర్ల మేర క్యూలలో నిలబడినా ఎరువులు దొరకడం లేదని, రైతు సేవా కేంద్రాల వద్ద 'నో స్టాక్' బోర్డులు దర్శనమిస్తున్నాయని షర్మిల తెలిపారు. వ్యవసాయ, విజిలెన్స్ శాఖలు ఈ అక్రమ రవాణాను ఎందుకు అడ్డుకోవడం లేదని నిలదీశారు. కూటమి ప్రభుత్వానిది సాగుకు పెద్దపీట వేయడం కాదని, రైతు మెడపై కత్తిపీట పెట్టడమేనని ఆమె ఘాటుగా విమర్శించారుఈ యూరియా సంక్షోభంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెంటనే స్పందించి సమాధానం చెప్పాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు. బ్లాక్ మార్కెట్ దందాను తక్షణమే అరికట్టి, ప్రైవేట్ వ్యాపారులపై విజిలెన్స్ దాడులు నిర్వహించాలని కోరారు. యూరియాను అక్రమంగా నిల్వ ఉంచిన వారిపై నిత్యావసర వస్తువుల చట్టం (%జుజు౹ూఌ%) కింద కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఖరీఫ్ సీజన్‌కు అదనంగా అవసరమైన 1.5 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను వెంటనే సొసైటీల ద్వారా రైతులకు సరఫరా చేసి ఆదుకోవాలని ఆమె ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఒక్క బస్తా కూడా అధిక ధరలకు అమ్మకుండా చూడాలని.. బ్లాక్ మార్కెట్‌ను అరికట్టడానికి వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. శుక్రవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ యూరియా సరఫరా విషయంలో కేంద్రాన్ని బద్నాం చేసే దురుద్దేశాన్ని రాష్ట్ర ప్రభుత్వం మానుకోవాలని హితవు పలికారు.రైతులకు సక్రమంగా యూరియా సరఫరా అయ్యేలా రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే తెలంగాణలో 2.04 లక్షల టన్నుల యూరియా ఖరీఫ్ సీజన్ కోసం ఓపెనింగ్ స్టాక్‌గా ఉందని కిషన్‌రెడ్డి చెప్పారు. అయితే ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో రైతులు విత్తనాలు వేయక ముందే రాష్ట్ర ప్రభుత్వం.. కేంద్రం యూరియా సరఫరా చేయడం లేదని ప్రకటించి భయానక వాతావరణాన్ని సృష్టించిందని మండిపడ్డారు.

# ఏదీ వృథా కాదు.. చెత్త ద్వారా సంపద సృష్టించొచ్చు

ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. కాకినాడ జిల్లా పెద్దాపురంలో నిర్వహించిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర సభలో సీఎం పాల్గొన్నారు."పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత. అంటు వ్యాధులు రావడానికి ప్రధాన కారణం చెత్త, అపరిశుభ్రత. గత వైకాపా ప్రభుత్వం చెత్తపై పన్ను వేసింది గానీ.. చెత్త మాత్రం తీయలేదు. ప్రజారోగ్యాన్ని వైకాపా ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదు. అక్టోబరు 2 నాటికి అన్ని మున్సిపాలిటీల్లో చెత్తాచెదారం తొలగిస్తాం. గత ప్రభుత్వంలో అరాచకాన్ని సృష్టించారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కార్యక్రమాలు చేస్తున్నాం. ప్రతి ఒక్కరి ఆదాయం పెరిగి.. ఆరోగ్యంగా ఉండాలనేదే నా ఏకైక కోరిక. మన ఆలోచనలు ఎప్పుడూ స్వచ్ఛంగా ఉండాలి. ఈ ప్రపంచంలో ఏదీ వృథా కాదు.. చెత్త నుంచి సంపద సృష్టించొచ్చు. ఈ-వేస్ట్‌ను రీసైక్లింగ్‌కు పంపేలా ఆలోచనలు చేస్తున్నాం. పేదవాడి ఆరోగ్యం కోసం అన్ని చర్యలు తీసుకుంటున్నాం. పెద్దాపురంలో 100 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేస్తాం" అని చంద్రబాబు హామీ ఇచ్చారు.

**సూపర్ సిక్స్.. సూపర్ హిట్**

"సంపద సృష్టించడం.. ఆదాయాన్ని పెంచడం మాకు తెలుసు. అప్పులతో సంక్షేమ కార్యక్రమాలు చేస్తే దీర్ఘకాలం కొనసాగదు. నేను సూపర్ సిక్స్ అంటే సాధ్యం కాదన్నారు.. చేసి చూపించాం. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయ్యింది. అన్నదాత సుఖీభవ కింద రైతులకు ఎప్పటికప్పుడు వారి ఖాతాల్లో నగదు జమచేస్తున్నాం. రాష్ట్రంలో 40వేల హెయిర్ కటింగ్ సెలూన్లకు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. ఉచిత బస్సు ప్రయాణంతో మహిళలు చాలా ఆనందంగా ఉన్నారు. ఏటా 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. అన్ని వర్గాలకు మేలు చేసేందుకు కృషి చేస్తున్నాం. పీ-4 ద్వారా పేదప్రజలను ఆదుకుంటున్నాం. పేదలపై పన్నుల భారం తగ్గించాలని కేంద్రం యోచిస్తోంది" అని సీఎం తెలిపారు.అమరావతి మునిగిపోయిందని వైకాపా దుష్ప్రచారం చేస్తోంది"వైకుంఠపాళి ఆటలు మన రాష్ట్రానికి వద్దు. మనకు అభివృద్ధి కావాలి.. పేదరికం పోవాలి. పేదవాళ్లకు సాయం చేసేందుకు మార్గదర్శులు ముందుకు రావాలి. పెద్దాపురం నియోజకవర్గ సమస్యలన్నీ పరిష్కరిస్తాం. ఎన్నికల ముందు పింఛన్ల పేరుతో ఎండల్లో తిప్పి వృద్ధుల మరణానికి కారణమయ్యారు. వాలంటీర్ల వ్యవస్థ లేకున్నా ఇంటికెళ్లి మరీ పింఛను ఇస్తున్నాం. మీ రాష్ట్రంలో భూతం ఉంది.. మళ్లీ రాదని గ్యారంటీ ఏంటని అడుగుతున్నారు. వదల బొమ్మాళీ అంటున్న వైకాపా భూతాన్ని పూర్తిగా భూస్థాపితం చేస్తేనే రాష్ట్రానికి భవిష్యత్తు ఉంటుంది. రాష్ట్రం బాగు కోసం కూడా పది తరాల ముందు ఆలోచించాలి. అసెంబ్లీలో ప్రతిపక్ష స్థానం దక్కలేదు.. అందుకే బయట విషం చిమ్ముతున్నారు. కారు కింద సొంత కార్యకర్త పడినా పట్టించుకోరు. నెల్లూరు వెళ్లి మార్ఫింగ్ ఫొటోలతో ప్రచారం చేశారు. అమరావతి మునిగిపోయిందని వైకాపా దుష్ప్రచారం చేస్తోంది. అమరావతికి నిధులు ఇవ్వొద్దని అందరికీ లేఖలు రాశారు. ప్రపంచంలోనే గొప్ప నగరంగా అమరావతిని తయారు చేస్తాం. అమరావతి, విశాఖ, తిరుపతిని మహానగరాలుగా మారుస్తాం. పెట్టుబడులు పెట్టేందుకు వస్తే ఎవరైనా ఆహ్వానిస్తారు. వైకాపా నేతలు మాత్రం పెట్టుబడిదారులను బెదిరిస్తారు. వైకాపా హయాంలో నకిలీ వ్యక్తులకు దివ్యాంగుల పింఛన్లు ఇచ్చారు. పింఛన్లు అర్హులకే అందాలి.. అనర్హులకు కాదు. రాష్ట్ర ప్రతిష్ఠ దెబ్బతీసేలా విషప్రచారం చేస్తున్నారు. మనది విజన్ రాజకీయం.. వాళ్లది క్రిమినల్ రాజకీయం" అని చంద్రబాబు అన్నారు.ఏదీ వృథాకాదని, చెత్త ద్వారా సంపద సృష్టించొచ్చని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. కాకినాడ జిల్లా పెద్దాపురంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర సభ నిర్వహించారుఈ సభలో పాల్గొన్న ఆయన గత ప్రభుత్వం తీసుకొచ్చిన చెత్తపన్ను విధానంపై విమర్శలు కురిపించారు. జగన్ హయాంలో చెత్తకు పన్ను వేశారని, కానీ తీయలేదని ఎద్దేవా చేశారు. ప్రజారోగ్యాన్ని గత ప్రభుత్వం గాలికొదిలేసిందని విమర్శించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు.అన్ని మున్సిపాలిటీల్లోని చెత్తా చెదారాన్ని అక్టోబర్ 2 నాటికి తొలగిస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రపంచంలో ఏదీ వేస్ట్ కాదని, చెత్తతో కూడా సంపద సృష్టించొచ్చని చెప్పారు. ప్రజల ఆలోచనా విధానం మారాలని అప్పుడే స్వర్ణాంధ్ర సాధ్యమవుతుందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.కాకినాడ జిల్లా పెద్దాపురం లో "స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర" కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పారిశుద్ధ్య కార్మికులకు సీఎం చంద్రబాబు బీమా మంజూరు చేశారు.ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ గత పదేళ్లలో జరిగిన 10 సంఘటనలను ఆయన గుర్తు చేశారు. వైసీపీ కుట్ర రాజకీయాలు, జగన్ క్రిమినల్ పాలిటిక్స్ ఎలా ఉంటాయో సీఎం వివరించారు. అసెంబ్లీలో ప్రతిపక్షం లేదని, కానీ బయట ఓ రాజకీయ పార్టీ ఉందని విమర్శించారు. రాష్ట్రంలో ఎప్పుడూ లేని సమస్యలు చూస్తున్నానని చెప్పారు. సోషల్ మీడియాలో మహిళలపై దుష్ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. విశ్వసనీయత లేని నాయకుడు జగన్ అని వ్యాఖ్యానించారు.

# స్వామి వారు చూపిన మార్గంలో ఆధ్యాత్మిక సేవకు సాధన - శ్రీ సత్య సాయి సేవా సంస్థ



**శ్రీకాళహస్తి,గాయత్రి వార్తలు** – శ్రీ సత్య సాయి బాబా వారి 100వ జన్మదిన వేడుకలు ప్రపంచవ్యాప్తంగా ప్రశాంతి నిలయానికి వచ్చే లక్షలాది మంది భక్తులకు ఏ విధమైన సేవలు అందించాలని విషయంపై ఈరోజు తిరుపతి జిల్లాలోని సాయి సేవకులందరూ జిల్లా స్థాయి సేవాదళ్ శిక్షణ శిబిరం కార్యక్రమంలో భాగంగా శ్రీకాళహస్తి పట్నంలోని ముత్యాలమ్మ గుడి వీధిలో ఉన్న శ్రీకాళహస్తి సాయిబాబా మందిరంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు చుండూరు సురేంద్ర, రాష్ట్ర సేవా కోఆర్డినేటర్ శ్యాం ప్రసాద్, రాష్ట్ర జాయింట్ సేవా కోఆర్డినేటర్ విశ్వనాథరెడ్డి, స్నేహలతలు పుట్టపర్తిలో చేపట్టవలసిన సేవల గురించి దిశా నిర్దేశం చేశారు. అలాగే యువతకు సంబంధించిన కార్యక్రమాలను గురించి రాష్ట్ర యూత్ కోఆర్డినేటర్ గౌతమ్ తెలియజేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అమర్నాథ్, జిల్లా స్థాయి సంస్థ పదాధికారులు, సమితి కన్వీనర్లు పాల్గొన్నారు. శ్రీకాళహస్తి సమితి కన్వీనర్ పాండురంగయ్య మరియు వారి బృందం వచ్చిన వారికి తగిన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం వచ్చిన భక్తులకు సేవలపై శిక్షణ కార్యక్రమం జరిగింది. దీనిలో ప్రశాంతి సేవల ప్రాముఖ్యత, ప్రశాంతి సేవలు, శ్రీ సత్యసాయి సేవా సంస్థల మహిళా పాత్ర ,నిత్య నారాయణ సేవ, గ్రామ సేవలు, ప్రశాంతి సేవలు, శ్రీ సత్యసాయి సేవా సంస్థ యువత కార్యక్రమాలు , స్వామి వారు చూపిన మార్గంలో ఆధ్యాత్మిక సేవకు సాధన ,భగవాన్ శ్రీ సత్యసాయిబాబా వారి శత వర్ష జన్మదిన దినోత్సవ కార్యక్రమాలు పై అవగాహన కల్పించారు. ఆఖరిన మంగళహారతో కార్యక్రమాన్ని ముగించారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ కావున రాబోవు శ్రీ సత్య సాయి బాబా వందవ జన్మదినోత్సవ వేడుకలకు ప్రపంచ వ్యాప్తంగా భక్తులు విచ్చేస్తారు, వారికి సేవలు చేస్తే స్వామివారి సేవ చేసినంత పుణ్యం కలుగుతుందని తెలిపారు.

# టిడిపి పట్టణ ముస్లిం మైనార్టీ అధ్యక్షునిగా అలహార్ నియామకం.



**కావలి : గాయత్రి వార్తలు,** కావలి పట్టణ ముస్లిం మైనార్టీ అధ్యక్షులుగా అలహార్ నియమించడం జరిగింది. కావలి పట్టణంలో తెలుగుదేశం పార్టీకి నమ్మకంగా పనిచేసిన అలహార్ ను గుర్తించిన పార్టీ పార్టీలో సముచిత స్థానం కల్పించాలని ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ముస్లిం మైనార్టీ పట్టణ అధ్యక్షునిగా అలహార్ నియమించడం జరిగింది.
అనంతరం మైనార్టీ పట్టణ అధ్యక్షుగా నియమించిన అల్హార్ మాట్లాడుతూ, నా మీద నమ్మకం ఉంచి నాకు ఈ పదవి బాధ్యతలు అప్పజెప్పిన కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే అధిష్టానానికి లోబడి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పార్టీ ఆదేశాల మేరకే పని చేస్తానని, ఎక్కడ కూడా పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకుండా నీతి, నిజాయితీ నిబద్దతతో పని చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు.

# హెల్పింగ్ హాండ్స్ సంస్థ సేవలు ఆదర్శనీయం ఆర్.డి.ఓ.భాను ప్రకాష్ రెడ్డి

**శ్రీ కాళహస్తి, గాయత్రి వార్తలు** – శ్రీ కాళహస్తిలోని హెల్పింగ్ హాండ్స్ సంస్థ చేస్తున్నా సేవకార్యక్రమంలలో భాగంగా నేడు 165 నెల సేవా కార్యక్రమాలు నిర్వహించారు, ప్రత్యేక ప్రతిభవంతులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు ,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీకాళహస్తి ఆర్డిఓ భాను ప్రకాష్ రెడ్డి పాల్గొని ప్రత్యేక ప్రతిభావంతులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు.. అనంతరం హెల్పింగ్ హాండ్స్ సంస్థ మీద నూతనంగా పాటను చిత్రీకరించడంతో ఈ పాటను ఆర్డీవో భాను ప్రకాష్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు..ఈ సందర్భంగా ఆర్డీవో భాను ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ..హెల్పింగ్ హాండ్స్ చేస్తున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు , హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ అధినేత మునీర్ భాషకు అభినందనలు తెలియజేస్తూ, హెల్పింగ్ హాండ్ సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలలో తాను కూడా భాగస్వామిని తనవంతు సేవా అందిస్తానని ఈ సందర్భంగా హెల్పింగ్ హాండ్స్ సంస్థ అధినేత మున్నీర్ భాషను కోరారు. హెల్పింగ్ హాండ్స్ సంస్థ వచ్చేస్తున్న సేవా కార్యక్రమాలను ఆదర్శంగా తీసుకున్న ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి వారికి తోచిన విధంగా పేదలకు సహాయం చేయాలని సందర్భంగా కోరారు. రేపటి నుంచి రేషన్ స్మార్ట్ కార్డులు ప్రజలకు పంపిణీ చేస్తున్నామని తెలియజేశారు, కాళహస్తిలో 11వేల పైచిలుకు స్మార్ట్ రేషన్ కార్డులు వచ్చి ఉన్నాయని, వాటిని రేపటి నుంచి ఐదు రోజులపాటు ప్రజలకు పంపిణీ చేయనున్నామని, ప్రజలు వారి వారి ఇళ్ల వద్ద ఉంటే రెవెన్యూ శాఖ సిబ్బంది వచ్చి ఈ కేవైసీ చేసి, స్మార్ట్ రేషన్ కార్డులను అందజేస్తామని, ప్రజలు తమ ఇళ్ల వద్దే ఉండి ఈ స్మార్ట్ రేషన్ కార్డులు తీసుకోవాల్సిందిగా ఆయన ప్రజలను కోరారు.



# ఆపేసా జిల్లా కార్యదర్శిగా రమేష్ సింగ్ఎన్నిక.



**కావలి గాయత్రి వార్తలు:** ఆంధ్రప్రదేశ్ ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ ఆర్డినేట్ అసోసియేషన్ నెల్లూరు జిల్లా కార్యదర్శిగా కావలి తాసిల్దార్ కార్యాలయంలో ఏఎస్ఓ గా విధులు నిర్వహిస్తున్న రమేష్ సింగ్ ఎన్నికయ్యారు వీరు గతంలో రెండు పర్యాయాలు వింజమూరులో ఎన్జీవో అసోసియేషన్ అధ్యక్షునిగా గౌడ ఎన్నుకవడం విశేషం తను చేయుచున్న విధుల్లో సమర్థవంతంగానూ నీతి నిజాయితీగా నిర్వహిస్తున్నారు. ఉన్నత అధికారులు వద్ద మంచి పేరు ప్రతిష్టలు తీసుకొచ్చినందుకు తనకున్న నిజాయితీని బట్టి ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఇప్పటివరకు తను చేసిన కార్యాలయాల్లో ఎక్కడ కూడా రిమార్కు లేకుండా ఉన్నతాధికారుల యొక్క ఆదేశాల మేరకే పని చేస్తూ ఉన్నట్లు తెలిపారు నా మీద నమ్మకం ఉంచి నాకు బాధ్యతలు అప్పజెప్పిన సక్రంగా నిర్వర్తిస్తామని తెలిపారు.

# జమాయిలు అక్రమ టోల్ వసూళ్లపై చర్యలు ఏవి

**గాయత్రి వార్తలు కుక్కునూరు ఆగస్టు 24 :**



జమాయిలు అక్రమ టోల్ వసూళ్లపై చర్యలు ఏవి అని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు యర్రంశెట్టి నాగేంద్రరావు ప్రభుత్వ అధికారులను విమర్శించారు. ఆదివారం నాడు స్థానిక సుందరయ్య భవనం ప్రజా సంఘాలు కార్యాలయంలో నిర్వహించిన సీపీఎం ముఖ్య కార్యకర్తలు సమావేశంలో నాగేంద్రరావు మాట్లాడుతూ...మండలంలో బోనగిరి, రాయిగూడెం,ఇబ్రహీంపేట,గణపవరం,బంజరగూడెం, అల్లిగూడెం,వేలేరు గ్రామాల్లో వెయ్యికి పైగా జమాయిలు నర్సరీలు ఉన్నాయి. అట్టి నర్సరీలు గిరిజనులు కాకుండా గిరిజనేతరులు ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా అక్రమంగా నిర్వహిస్తున్నారని అన్నారు. అక్రమంగా నిర్వహిస్తున్న నర్సరీలుపై అధికారులు చర్యలు తీసుకోకుండా వీళ్లకు అనుకూలంగా గణపవరం,తొండిపాక,పెదరావిగూడెం గ్రామ పంచాయతీలు బయట వ్యక్తులకు వేలంపాట పేరుతో ఇచ్చి అక్రమంగా టోల్ పన్ను వసూలు చేస్తున్నారు అని అన్నారు. జమయిలు మొక్కలు ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేస్తున్నప్పటికీ స్థానిక వ్యాన్, మినీ వ్యాన్ డ్రైవర్లకు ఉపాధి ఉండటం లేదని అన్నారు. అక్రమ వసూలు చేయడానికి,వేలం పాట ద్వారా బయట వ్యక్తులకు కాంట్రాక్టు ఇవ్వడానికి ఏ ఆర్డర్ కాపీ ఉందని ఇచ్చారు అని ప్రభుత్వాని ప్రశ్నించారు. పలు మార్లు ఈ విషయం పై విమర్శలు వస్తున్న స్థానిక అధికారులు ఎందుకు స్పందించడం లేదని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి అక్రమంగా టోల్ వసూలు చేస్తూన్న వారిపై,అక్రమంగా నిర్వహిస్తున్న నర్సరీలపై చర్యలు తీసుకోవాలని, వీటిని ప్రోత్సహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి నాగేంద్రరావు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఎం మండల నాయకులు యర్నం సాయికిరణ్,షేక్ వలిపాషా,శ్యామల లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# తొట్టంబేడులో కొత్తరకం కబ్జాలు

**– మట్టి వ్యర్థాల చాటున కబ్జా**
**– పట్టించుకోని రెవెన్యూ అధికారులు**



**తొట్టంబేడు మండలం, గాయత్రి వార్తలు:** శ్రీకాళహస్తి కి కూతవేటు దూరంలో ఉన్న తొట్టంబేడు రెవెన్యూ పరిధిలో ఈదులగుంట చెరువు సగభాగం కబ్జా కు గురైంది. అయితే మిగిలి ఉన్న కొద్ది భూ భాగం భూ బకాసురులు కొత్త రకం తరహాలో కబ్జాలు చేస్తున్నారు. ఇందులో భాగంగా ట్రాక్టర్లు సాయంతో మట్టి వ్యర్థాలను గుట్టల గుట్టలుగా నింపి కొద్ది రోజులు గడిచిన తర్వాత చదును చేయడానికి సిద్ధంగా ఉన్నారు. అయితే ఈ విషయంపై పత్రికల్లో వచ్చినప్పటికీ అధికారులు నిమ్మకు నీరుతున్నట్లు వ్యవహరిస్తున్నారు. మట్టి రోడ్డును ఆనుకొని భూ కబ్జాల పర్వం ప్రారంభమైంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఈ ఒక్క ప్లాటు మాత్రమే కాదు దాదాపు 20 ప్లాట్లు ఈ రోడ్డును హానికని ఉన్న చెరువు భూ- భాగం మొత్తం కబ్జాకు గురవుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా స్థాయి అధికారులు ప్రజా ప్రతినిధులు ఈ కబ్జాను అడ్డుకొని ఈదుల గుంటలో మిగిలి ఉన్న చెరువును కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

# తిరుపతిలో అమరావతి ఛాంపియన్‌షిప్ రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు ఘనంగా ప్రారంభం...

**– మంత్రి రాంప్రసాద్ రెడ్డి తో కలిసి పాల్గొన్న తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి..**



**గాయత్రి వార్తలు** తిరుపతి వేదికగా ఆదివారం అమరావతి ఛాంపియన్‌షిప్ రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా ఎంపికైన అథ్లెట్లు వివిధ క్రీడాంశాలలో తమ ప్రతిభను ప్రదర్శించేందుకు పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి శ్రీ రాంప్రసాద్ రెడ్డి, ప్రముఖ సినీ నటుడు శ్రీ నారా రోహిత్, తుడా చైర్మన్ శ్రీ డాలర్స్ దివాకర్ రెడ్డి, శ్యాప్ చైర్మన్ శ్రీ రవి నాయుడు,జిల్లా కలెక్టర్ శ్రీ వెంకటేశ్వర్ ఇతర ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు. వారు క్రీడల ప్రారంభోత్సవాన్ని ప్రారంభించి, పాల్గొంటున్న అథ్లెట్లను ఉత్సాహపరిచారు. ముందుగా క్రీడాజ్యోతిని వెలిగించి బెలూన్స్ ఎగరవేశారు.. అనంతరం మంత్రి ఆర్చరీ క్రీడా ఆడి క్రీడాకారులను ప్రోత్సహించారు.. అనంతరం బాల బాలికల 100 మీటర్ల పరుగు పందాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ, “ఇలాంటి రాష్ట్రస్థాయి పోటీలు యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంలో ఎంతో సహాయపడతాయి. ఈ పోటీలు ద్వారా ప్రతిభావంతులైన క్రీడాకారులకు రాబోయే రోజుల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతినిధిత్వం చేసే అవకాశం కలుగుతుంది,” అని తెలిపారు. తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ, “క్రీడలు శారీరక ధృడతతో పాటు మానసిక ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తాయి. యువత క్రీడలవైపు మరింత ఆసక్తి కనబర్చాలని సూచించారు. గతంలో తిరుపతి వేదికగా జాతీయస్థాయి క్రీడలు జరిగాయని ఇప్పుడు చంద్రబాబు హయాంలో తిరిగి జాతీయ స్థాయి క్రీడలకు తిరుపతిలో జరగడం సంతోషంగా ఉందన్నారు తిరుపతి క్రీడాకారులు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించి తిరుపతి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.మూడురోజుల పాటు ఈ క్రీడలు కొనసాగనున్నాయి. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి హాజరైన క్రీడాకారులు రన్నింగ్, కోకో, ఆర్చరీ, బ్యాట్మెంటన్, కబడి,టెన్నిస్ వంటి అనేక క్రీడలలో పోటీపడనున్నారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు అధికారులు క్రీడాకారులు పాల్గొన్నారు.


# పిల్లల ఆహార విషయంలో రాజీ వద్దు

**– మన బిడ్డలు లాగే చూడండి**
**– బొజ్జల బృందమ్మ హెచ్చరిక**



**: రేణిగుంట, గాయత్రి వార్తలు:** వసతి గృహాల్లో ఉన్న పిల్లలను మన పిల్లలు లాగే చూసుకోవాలే కానీ ఏదో వారికి వండామా వడ్డించామా అన్న ధోరణితో వ్యవహరిస్తే చర్యలు తప్పదని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాతృమూర్తి బొజ్జల బృందమ్మ హెచ్చరించారు. ఆదివారం రేణుగుంట లోని బీసీ వసతిగృహంతో పాటు విమానాశ్రయంలో ఉన్న గురుకుల పాఠశాలలో కూడా ఆమె ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గురుకుల పాఠశాలలో విద్యార్థులకు వండిన ఆహారాన్ని పరిశీలించిన ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం రాజీ పడకుండా పరిపూర్ణమైన ఆరోగ్యకర ఉత్పత్తులను అందిస్తున్నాయని, అయితే నిర్వాహకులు నాణ్యతతో కూడిన వంట వండియడంలో ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని నిలదీశారు. మరొకమారు తాను ఇక్కడికి ఏదో ఒక రోజు తనిఖీకి వస్తానని అప్పుడు కూడా ఆహారం ఇలానే ఉంటే తీవ్రమైన చర్యలు తప్పదని హెచ్చరించారు. పిల్లలకు మంచి ఆహారం అందించడంలో కూటమి ప్రభుత్వం వెనకడుగు వేయదని తెలిపారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా, నాయకులు బాబు, రవి, కన్నన్ రెడ్డి, దినేష్, మేరీ, జయ సుమన్,తదితరులు పాల్గొన్నారు

# కేంద్ర మంత్రికి ఘనస్వాగతం



**రేణిగుంట, గాయత్రి వార్తలు:** కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాసు వర్మకు రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆదివారం ఘన స్వాగతం లభించింది. విజయవాడ నుంచి ఇండిగో విమానంలో రేణిగుంటకు చేరుకున్న ఆయనకు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు శాలువతో సత్కరించి స్వాగతం పలికారు. అనంతరం కేంద్రమంత్రి రోడ్డు మార్గన తిరుపతికి బయలుదేరి వెళ్లారు.

# ఆర్జికెలోని చైతన్య భూమి ప్రాంగణంలో బీసీ రిజర్వేషన్ల సాధన లక్ష్యంగా వాల్ పోస్టర్ ఆవిష్కరణ

- 42 శాతం బీసీల రిజర్వేషన్ల సాధనకు దళిత సంఘాల ఐకాస రాష్ట్ర కమిటీ పూర్తి మద్దతు.
- తెలంగాణ దళిత సంఘాల ఐ.కా.స రాష్ట్ర అధ్యక్షులు బత్తుల చంద్రం
- తెలంగాణ దళిత సంఘాల ఐకాస రాష్ట్ర కమిటీ మేడ్చల్, మల్కాజ్గిరి అధ్యక్షులు సానాది సాయిబాబ
- మాజీ కౌన్సిలర్,ఆర్ జి కే కాలనీ డెవలప్మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు మంగళ పూరి వెంకటేష్
- ఈ నెల ఆగస్టు 27 నుండి డిసెంబర్ 27 వరకు

**తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల్లో బీసీల 42 శాతం రిజర్వేషన్లు లక్ష్యంగా అమలు చేయాలి..!**



గాయత్రి వార్తలు

తెలంగాణ దళిత సంఘాల ఐకాస రాష్ట్ర కమిటీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులుగా సానాది సాయిబాబ నియామకం సందర్భంగా మేడ్చల్ జిల్లా కీసర మండలం దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప కాలనీలోని చైతన్య భూమి ప్రాంగణంలో వార వారం జ్ఞానమాల కార్యక్రమంలో భాగంగా డాక్టర్ బాబాసాహెబ్ భీమ్ రావు అంబేద్కర్ గారికి 181వ పూలమాల కార్యక్రమానికి తెలంగాణ దళిత సంఘాల ఐకాస రాష్ట్ర కమిటీ మేడ్చల్, మల్కాజ్గిరి అధ్యక్షులు సానాది సాయిబాబ ముఖ్య అతిథులుగా హాజరై డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారికి పూలమాల స్మరించుకొని,అనంతరం మాజి కౌన్సిలర్, ఆర్ జి కే కాలనీ డెవలప్మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు మంగళ పూరి వెంకటేష్, ఆర్ జి కే మాల సంక్షేమ సంఘం అధ్యక్షులు యాట రాజు లతో కలిసి తెలంగాణ దళిత సంఘాల ఐకాస రాష్ట్ర కమిటీ బీసీ రిజర్వేషన్ల సాధన లక్ష్యంగా వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. పూలమాల కార్యక్రమం అనంతరం దమ్మాయిగూడ మున్సిపల్ మాజీ కౌన్సిలర్, ఆర్ జి కె కాలనీ డెవలప్మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు మంగళ పూరి వెంకటేష్,మాల సంక్షేమ సంఘం అధ్యక్షులు యాట రాజు లతో కలిసి తెలంగాణ దళిత సంఘాల ఐకాస రాష్ట్ర కమిటీ మేడ్చల్, మల్కాజ్గిరి అధ్యక్షులు సానాది సాయిబాబ కు పూలమాల వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మేడ్చల్ జిల్లా కీసర మండలం దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప కాలనీకి చెందిన దళిత బిడ్డ తెలంగాణ దళిత సంఘాల ఐకాస రాష్ట్ర కమిటీ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులుగా సానాది సాయిబాబ కు నియమించడం చాలా సంతోషకరమైన విషయమని అన్నారు.తెలంగాణ దళిత సంఘాల ఐ.కా.స రాష్ట్ర అధ్యక్షులు బత్తుల చంద్రం మేరకు బీసీల 42% శాతం రిజర్వేషన్ల సాధన కోసం,తెలంగాణ దళిత సంఘాల ఐక్య కార్యాచరణ సమితి కమిటీ పక్షాన సంపూర్ణ మద్దతు తెలుపుతూ రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాల హక్కుల సాధన కోసం తెలంగాణ దళిత సంఘాల ఐకాస రాష్ట్ర కమిటీ చేపట్టబోయే కార్యక్రమాలల్లో చురుకుగా పాల్గొంటూ, మహాత్మ జ్యోతిరావు పూలే, అంబేద్కర్ ఆశయాల సాధనకై పోరాటం చేయాలని,కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించే బిల్లును ఆమోదించాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో ఎక్కువ జనాభా మన దళిత బహుజనులదేనని మనమంతా కలిసి ఏకతాటిపైకి వచ్చి రిజర్వేషన్ల కోసం ఒక్కటిగా అందరం కలిసి బలంగా పోరాడుదామని పిలుపునిచ్చారు..ఎస్సీ, ఎస్టీ, బీసీలము వేరు కాదు మేమంతా ఒకటేనని ప్రజలను చైతన్య పరచడానికి,పాదయాత్ర, రథయాత్రలతో పాటు ప్రతి జిల్లాలో సభలు ఏర్పాటు చేయడం జరుగుతుందని,ఈ కార్యక్రమాలకు పెద్ద ఎత్తున దళిత బహుజనలంతా విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దమ్మాయిగూడ మున్సిపల్ మాజీ కౌన్సిలర్, ఆర్ జి కె కాలనీ డెవలప్మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు మంగళ పూరి వెంకటేష్,మాల సంక్షేమ సంఘం అధ్యక్షులు యాట రాజు,ఆర్ జి కె కాలనీ డెవలప్మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు మోత రాజేంద్రప్రసాద్, మాల సంఘం గౌరవ అధ్యక్షులు తాడేపల్లి అబ్బులు,
ఆర్ జి కె కాలనీ డెవలప్మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ తగిలే రాధాకృష్ణ, మాల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కోలాటి రాజు, మాల సంఘం కోశాధికారి చెన్నయ్య,ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్ రావు, సంఘం సభ్యులు పాడుగుల చంద్రమౌళి,కె వి రావు,జయమయ్య,మురళి,తదితరులు పాల్గొన్నారు.

# గోనెపల్లి లో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణ

- ఆవిష్కరించిన మాజీ మంత్రి హరీష్ రావు, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్



గాయత్రి వార్తలు

చిన్నకోడూరు మండలం గోనెపల్లి గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహా ఆవిష్కరించిన మాజీ మంత్రి హరీష్ రావు మరియు మాజీ మంత్రివర్యులు శ్రీనివాస్ గౌడ్ మరియు గౌడ కల్లుగీత గీత వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆయిలీ వెంకన్న గౌడ్ మరియు ఆయనతో వచ్చిన గౌడ సంఘం రాష్ర అధ్యక్షులు ను దుద్దెడ గ్రామంలో సన్మానించిన గౌడ సంఘాల సమితి రాష్ట్ర కో . కన్వీనర్ అంబటి బాలచందర్ గౌడ్ మరియు పెద్దంకుల శ్రీనివాస్ గౌడ్ మరియు మాజీ ఎంపీపీ దుర్గయ్య బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నూనె కుమార్ తో కలిసి దుద్దెడ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు కొండపాక మండల గౌడ సంఘం నాయకులు వారికి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దుద్దెడ బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు రాము , బి ఆర్ ఎస్ నాయకులు ఎల్లం యాదవ్ ,గౌనె శ్రీనివాస్ ,ఆకుల ప్రదీప్ గౌడ్ ,శ్రీనివాస్ ,వేణు గౌడ్ ,అంకిరెడ్డిపల్లి వెంకటే ,భాను ,రవి ,కనకరాజు గౌడ్ ,హరీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మియాపూర్ నరేన్ గార్డ్న్‌లో బీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం..

గాయత్రి వార్తలు

శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నిర్వహించిన విస్తృత స్థాయి సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీపై తీవ్ర విమర్శలు చేశారు. శేరిలింగంపల్లిలో బీఆర్ఎస్ పార్టీ గెలిపిస్తే పార్టీని వదిలి వెళ్లిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీని ఆయన విమర్శించారు. అభివృద్ధి కోసమే కాంగ్రెస్‌లో చేరానని గాంధీ చెబుతున్నారని, అయితే శేరిలింగంపల్లిలో ఇప్పటివరకు ఒక్క అభివృద్ధి పని అయినా జరిగిందా అని ప్రశ్నించారు. సొంత ఆస్తులు కాపాడుకోవడానికే గాంధీ పార్టీ మారారని, ప్రజలకు నీతులు చెబుతున్నారని ఆరోపించారు.
బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి: బీఆర్ఎస్ హయాంలో శేరిలింగంపల్లి అభివృద్ధికి నమూనాగా మారిందని కేటీఆర్ అన్నారు. రూ. 9,500 కోట్లతో కేబుల్ బ్రిడ్జి, అండర్ పాస్‌లు, డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. 58, 59 జీవోల ద్వారా గ్రేటర్ హైదరాబాద్‌లోని పేద ప్రజలకు అండగా నిలిచామని, కుల మతాలకు అతీతంగా ప్రతి పేద కుటుంబాన్ని ఆదుకున్నామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపణలు: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల తర్వాత కూడా అప్పుల గురించి అబద్ధాలు ఆరోపిస్తోందని కేటీఆర్ విమర్శించారు. కరోనా సమయంలో కూడా రాష్ట్రంలో అభివృద్ధి ఆగలేదని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అప్పులంటూ తప్పుడు ప్రచారం చేస్తోందని, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదని మండిపడ్డారు. హైడ్రా పేరుతో పేదవాడి గుడిసెలను కూల్చివేస్తున్నారని, కానీ అదే హైడ్రాకు దుర్గం చెరువులో ముఖ్యమంత్రి సోదరుడి ఇల్లు కూల్చే దమ్ముందా అని ప్రశ్నించారు.రాజకీయ విశ్లేషణ 2023 గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్‌కు భారీ మెజారిటీ ఇచ్చారని, కాంగ్రెస్‌కు ఒక్క సీటు కూడా రాలేదని కేటీఆర్ గుర్తు చేశారు. ప్రజలు బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్‌పై నమ్మకంతో ఎమ్మెల్యేలను గెలిపించారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన తప్పుడు హామీలతో అధికారంలోకి వచ్చిందని, ఆర్.ఆర్. ట్యాక్స్





వసూలు చేస్తున్నారని ప్రధాని మోడీ ఆరోపించారని అన్నారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వెళ్ళిన ఎమ్మెల్యేలకు ఉప ఎన్నికలు వస్తే ఓటమి తప్పదని కేటీఆర్ స్పష్టం చేశారు. భవిష్యత్తు కార్యాచరణ వచ్చే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టాలని, కార్పొరేటర్లను గెలిపించాలని కేటీఆర్ పార్టీ కార్యకర్తలను కోరారు.

# హెల్పింగ్ హాండ్స్ సంస్థ సేవలు ఆదర్శనీయం - ఆర్.డి.ఓ.భాను ప్రకాష్ రెడ్డి

శ్రీ కాళహస్తి,
గాయత్రి వార్తలు
–



శ్రీ కాళహస్తిలోని హెల్పింగ్ హాండ్స్ సంస్థ చేస్తున్నా సేవకార్యక్రమంలలో భాగంగా నేడు 165 నెల సేవా కార్యక్రమాలు నిర్వహించారు, ప్రత్యేక ప్రతిభవంతులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు ,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీకాళహస్తి ఆర్డిఓ భాను ప్రకాష్ రెడ్డి పాల్గొని ప్రత్యేక ప్రతిభావంతులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు.. అనంతరం హెల్పింగ్ హాండ్స్ సంస్థ మీద నూతనంగా పాటను చిత్రీకరించడంతో ఈ పాటను ఆర్డీవో భాను ప్రకాష్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు..
ఈ సందర్భంగా ఆర్డీవో భాను ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ..
హెల్పింగ్ హాండ్స్ చేస్తున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు , హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ అధినేత మునీర్ భాషకు అభినందనలు తెలియజేస్తూ, హెల్పింగ్ హాండ్ సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలలో తాను కూడా భాగస్వామిని తనవంతు సేవా అందిస్తానని ఈ సందర్భంగా హెల్పింగ్ హాండ్స్ సంస్థ అధినేత మున్నీర్ భాషను కోరారు. హెల్పింగ్ హాండ్స్ సంస్థ వచ్చేస్తున్న సేవా కార్యక్రమాలను ఆదర్శంగా తీసుకున్న ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి వారికి తోచిన విధంగా పేదలకు సహాయం చేయాలని సందర్భంగా కోరారు. రేపటి నుంచి రేషన్ స్మార్ట్ కార్డులు ప్రజలకు పంపిణీ చేస్తున్నామని తెలియజేశారు, కాళహస్తిలో 11వేల పైచిలుకు స్మార్ట్ రేషన్ కార్డులు వచ్చి ఉన్నాయని, వాటిని రేపటి నుంచి ఐదు రోజులపాటు ప్రజలకు పంపిణీ చేయనున్నామని, ప్రజలు వారి వారి ఇళ్ల వద్ద ఉంటే రెవెన్యూ శాఖ సిబ్బంది వచ్చి ఈ కేవైసీ చేసి, స్మార్ట్ రేషన్ కార్డులను అందజేస్తామని, ప్రజలు తమ ఇళ్ల వద్దే ఉండి ఈ స్మార్ట్ రేషన్ కార్డులు తీసుకోవాల్సిందిగా ఆయన ప్రజలను కోరారు.

# ఎస్ఆర్ నగర్ లోని "మర్మ క్షేమ హాస్పిటల్ " ను ప్రారంభిన్చిన...సత్యం శ్రీరంగం


గాయత్రి వార్తలు

" మర్మ క్షేమలో 87 ఏళ్ల నాటి పాండిత్య వారసత్వం ద్వారా మార్గనిర్దేశం చేయబడినది – టీపీసీసీ అధికార ప్రతినిధి, శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్ డా. సత్యం శ్రీరంగం."
" ఆయుర్వేదంలో పాతుకుపోయిన భారతదేశంలోని కాలాతీత వైద్యం పద్ధతులను అనుసరిస్తాయి – టీపీసీసీ అధికార ప్రతినిధి, శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్ సత్యం శ్రీరంగం." ఎస్ఆర్ నగర్ లోని "మర్మ క్షేమ హాస్పిటల్ " ను ప్రారంభోత్సవంలో ముఖ్యఅతిధిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి హాస్పిటల్ ప్రారంభించిన టీపీసీసీ అధికార ప్రతినిధి, శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్ డా. సత్యం శ్రీరంగం. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ పురాతన వైద్యానికి పుట్టినిల్లు భారత దేశమని, 1939 నుంచే చెన్నై, బెంగుళూరు, కేరళలో ఉందని మరియు హైదరాబాద్ లో ప్రారంభించారని అన్నారు. ధన్వంతరి అందించిన పురాతన సాంప్రదాయ పద్ధతులు ద్వారా వైద్యం అందిస్తున్నారని, అసాధారణమైన వైద్యం వారసత్వాన్ని తీసుకువస్తుంది ఇది 87 సంవత్సరాల సాంప్రదాయ మర్మ-ఆధారిత చికిత్సపై నిర్మించబడింది. మూడు తరాల అంకితభావంతో కూడిన వైద్యుల ద్వారా అందించబడిన ఈ క్లినిక్, మర్మ చికిత్స యొక్క పురాతన శాస్త్రాన్ని ఆధునిక వెల్నెస్ అంతర్దృష్టులతో మిళితం చేసి సమతుల్యత, తేజస్సు మరియు సామరస్యాన్ని పునరుద్ధరించింది అన్నారు. రక్త ప్రసరణను మెరుగుపరచడానికి, లోతుగా స్థిరపడిన ఉద్రిక్తతను విడుదల చేయడానికి మరియు శరీరం యొక్క సహజ వైద్యం శక్తులను సక్రియం చేయడానికి కీలక శక్తి బిందువులను (మర్మాస్) ప్రేరేపించడంపై దృష్టి సారించి, ఈ అభయారణ్యం ప్రామాణికమైన, నాన్-ఇన్వాసివ్ మరియు పరివర్తన సంరక్షణ కోరుకునే వారికి ప్రశాంతమైన స్వర్గధామాన్నిఅందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎండీ ఆయుష్ టీవీ హరికృష్ణ , ఎండీ సుంబిజ్ సోలుషన్స్ అనంత్, హిందూ జాక్ అధ్యక్షులు కట్టెగుమ్మల రవీందర్ రెడ్డి, హెడ్ భక్తి వన్ ఛానెల్ జగన్మోహన్, సీఈఓ ఎంక్యూఎస్ టెక్నాలజీస్ కొటిన్స్, సిఇఒ బ్రైట్ వేస్ట్ టెక్నాలజీస్ తిరుమల రమేష్ బాబు మదమంచి,



ఎండీ లక్ష్మీపతి ప్రొడక్షన్స్ టి. లక్ష్మీపతి, అన్సెఎంట్ ఇండియన్ టెక్నాలజీ మదన్ గుప్త, మ్యూజిక్ ప్రొడ్యూసర్ సర్వేశ్వర్ రావు మంద, డిఎన్‌బి అనేస్తేషియా ఇంటెన్సివ్ కేర్ మెడిసిన్ డా. వేంకటశివరాం బోగిరి, దర్శకుడు గ్రీన్ ఆర్గాటెక్ ఇండియా లిమిటెడ్ సాయి దర్శన్ మందమంచి, ఎసిపి ఎస్ఆర్ నగర్ రాఘవేందర్ రావు, హాస్పిటల్ యాజమాన్యం, పలువురు వైద్యులు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి పరీక్షల శిబిరం




గాయత్రి వార్తలు

శభాష్ గూడెం ప్రాథమిక పాఠశాలలో ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ మాధవి పి,డాక్టర్ బాలకిషన్ కె ఆధ్య ఐ కేర్ సిద్ధిపేట మరియు చేర్యాల సౌజన్యంతో ఉచిత కంటి పరీక్షల శిబిరం నిర్వహించారు. ఈ యొక్క శిబిరంలో 52 మంది విద్యార్థులకు,100 మంది గ్రామ ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలలో 15 మందికి ఆపరేషన్ అవసరం అని గుర్తించారు. అందులో 6 మంది నీ ఆపరేషన్ కోసం సిద్దిపేట ఆధ్య ఐ కేర్ హాస్పిటల్ కి తీసుకుపోయారు. 10 మంది విద్యార్థులకు కళ్ళ అద్దాలు అవసరం అని నిర్ధారించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరాఠీ సంతోష్,ఉపాధ్యాయులు సోమారపు రేణుక ,పి. మోహన్ బాబు,బండకింది స్వప్న , చైర్మన్ గుడ్డేటి కనకలక్ష్మీ మరియు మాజీ సర్పంచ్ బొడ్డు కిరణ్,గంధాల బాలు,బండకింది రాజశేఖర్,బండకింది బాపురాజు, ఆశ వర్కర్ మారబోయిన అనిత,పూర్ణ, రాజుపేట జాను తదితరులు పాల్గొన్నారు.